

బాటనీ డిపార్ట్‌మెంట్‌లో వసంతవాయువులు వీచాయి. "అబ్బ! ఇంతకాలానికి చల్లని 'పిల్ల' గాలి. హాయ్, హాయ్" అన్నారు వటులు.

"పెధవ అప్పలమ్మ ముఖాల్లో క్రితంరోజుల్లో చచ్చేవాళ్ళంకదురా. ఇన్నాటికో బ్యూటీ మనడిపార్టుమెంట్ కొంపలోఅడుగెట్టింది. అందం-ఆనందం-కళాత్మకంగా కాలాత్మకంగా ప్రతిరోజూకొట్టొచ్చాయి. హమ్మయ్య! ఏరా భాస్కర్!" అన్నాడో తెలుగు పక్షి.

మిగతావాళ్ళంతా అవునన్నట్లు నవ్వారు. భాస్కరం నవ్వలేదు.

"ఏరా నవ్వలేదూ ఏమిట్రా వసంతం అన్నా నవ్వవూ. పెధవ కాకిజాడముఖమూ నీదూను" అన్నాడతనేమళ్ళీ. మళ్ళీ అంతానవ్వారు. భాస్కరం నవ్వాలని ప్రయత్నించినట్లున్నాడు.

నాటినుంచీ బాటనీప్రకృతి మరింత రమణీయంగావుంది. లేడీహాస్టలు బస్సు దిగగానే కోయిలగాళ్ళు వసంతానికి స్వాగతంచెబుతున్నారు. కొంయు అలా అరవబోయి కాకిలా గోల చేస్తున్నారు.

ఆమె నడుస్తుంటే ముందుగట్టి ట్టరాళ్ళు పరిచేస్తున్నారు. ఆమె కూర్చుంటే ఇదిలోని వాసనలను ముక్కుతో పట్టుకుంటున్నారు. పిల్చుంటే అంగరతుగ్గా పలుకుతున్నారు. వ్రాయకుంటే 'పెన్ ప్లీజ్ - హెవిట్' అనబోతున్నారు. ఆమె కావల్సిన నోట్సులు, టెక్స్టులు, రైళ్ళు, రికార్డులు పేపర్లు పెట్టి అడక్కుండా ఇవ్వబోతున్నారు.

పై కౌండ్ థంక్స్:

ఒక ఉత్సాహపూర్వాన ఎవడికివాడు బాటనీ వసంతాన్ని 'మైడియర్ వన్' అన్నారు గట్టిగా. ఆమె విన్నదనికూడా గ్రహించారు. భాస్కరం మాత్రం అలాంటి పిచ్చివేషాలు వెయ్యలేదు.

"వీడొక బ్రహ్మచారిగాడలా వున్నాడ్రా. అందమైన అమ్మాయిలను చూసి ఆనందించలేడు. యూనివర్సిటీ ఫస్టొస్తున్నాళ్ళా వుంది. గోటు హెల్ విత్ యువర్ యూ ఫస్ట్ మిస్టర్ భాస్కర్. అప్పట్లు వసంతం మేటినీకి కూర్చున్న సీటు నెంబరెంత?" ఒక పక్షి ప్రశ్నించాడు.

"టు హెల్ విత్ - లీలామహల్ క్యూ. వన్" అని తప్పని జవాబిచ్చాడు రెండో పక్షి.

భాస్కరం నవ్వాడు.

"హల్లో-థంకర్‌బాల్-బాబిగారు నవ్వార్రోయ్" అన్నాడు.

"షటప్, పెధవ భాస్కరంగారు నవ్వితే వసంత నవ్వినట్లు పంబర పతకావేం?" అన్నాడు రెండోవాడు. పాపం ముఖం మాడ్చుకున్నాడు వీడు. తంహాని భాస్కరం పక్కనే నవ్వాడు.

"ఏంట్రా వీడు బ్రహ్మచారిలో శాస్త్రావులా నవ్వుతున్నాడు." అన్నాడొక బర్డ్.

"మరి జయలలితలా నవ్వాలా! తప్పు ప్రశ్నలు వెయ్యక" అని కసిరేసి కూర్చోబెట్టాడు ప్రక్కనున్న బర్డ్.

భాస్కరం తల వంచుకున్నాడు. వసంతగాలులు వీచే టైమ్ అయిందని ఒక్కోపక్షి ఊంఘుతుంది కొమ్మమీదికి జారుతుంది.

ఇక్కడో గమనిక, అవన్నీ సాగుతున్న భాస్క



# హిజ్ డియర్ వన్



సి. సుబ్బారావు

"హల్లో!" ఆమె మాట్లాడలేదు.
"మిస్ వసంతా" మాట్లాడలేదు.
"ప్లీజ్ హేవిట్" మాట్లాడలేదు
"రికార్డ్ ప్లీజ్" అంది. సారీ అన్నాడు.
"నా దగ్గర లేదే" అన్నది దమయంతి.
"నో-నో-నో-నో మై రికార్డ్" అని వెయ్యి వోల్టుల బల్బు ఫేసులో వెలిగించాడు. ఇవ్వబోతూ
"నే పడగలేదే" అంది దమయంతి.

అంతే. కరంటు పోయింది. వెయ్యి వోల్టుల బల్బు ఆరిపోయింది. చీకట్లో కొట్టుకు వస్తున్నారు పక్షులు. వసంత భాస్కరం దగ్గరగా వచ్చింది భాస్కరం రికార్డిచ్చాడు. ఆమె థాంక్స్ చెప్పలేదు. చెప్పినా చెవులు దిబ్బళ్ళుపడ్డ పక్షులకు వినపడ్డేదు కాని వారి గుండె లొక్క క్షణం ఆగి...మ్యాడ్ స్పైన్స్ గదా మళ్ళీ కొట్టుకుంటున్నాయి.

వసంత భాస్కరం గాణ్ణి వరిస్తుందా! అసలీ భాస్కరం గాడెవడు? కొత్త వయ్యాపైసా (బరువు లేనిది) ముఖమూ వీడూను! ఎలాస్! ఓ! మైగాడ్ మై హెవెన్స్! పక్షులు తల్లి చచ్చిన పక్షుల్లా. మొగుడు చచ్చిన ముం...ల్లా విలపించారు.

ఓరీ భాస్కరం! ఛా - భాస్కరం పిచ్చిలా 'బావిగా' చాలు అవును. ఓరీ బావిగా ... విష్టాగరిష్టులమై వసంతావందనము సమర్పించు వేళ (చేతుల్లో ఉమ్ము...) ఈ దుష్కృత్యము సల్పిన నీవు దురాత్ముండవు. అలాటి నిన్ను...

"ధరణీ గర్భము దూరుగాక... గదిలో తాళము పెట్టుగాక - చేరికోకనాడ పారిపోయెదవు గాక." మదీయ చక్రాయుధంబుతో...

"చక్రాలెక్కడివిరా!" మధ్యలో ప్రశ్న.
"లేవా! అయితే తీయి. కొత్తం రాకెట్లు!"
ముత్యానికి కష్టపడి కోరస్‌లో, నాల్గు రిహార్సల్స్

తం. మిగతా పక్షులూ ఎమ్మెన్సి ఫైనల్‌లో ఉన్నారు. వి యస్సీ ప్యాసయి వచ్చిన వసంత ప్రీవియస్‌లో కాయినయ్యింది. ఇహ ప్రేమాయణం చదవండి.

అంత నొక్కదివసంబున ముగ్ధమోహన బొటపి మూర్తి వన 'వసంత'కు రికార్డు అవసరంబయ్యె. ఫైనలియర్లదగ్గర దక్క అన్యులకడ దొరకదయ్యె. పక్షులు ఒక్కొక్కడు రెండు రికార్డులు కాపీలుతీయించి (!!) పసుపుగ్గా నిలబడ్డారు.

వసంత రికార్డు స్వయంవరానికి దమయంతిలా వచ్చింది.

చేసి భాస్కరంగాణ్ణి గోలచేయవలెనని శపథం చేశారు పక్షులు. అసలు ప్రశ్నలు పక్షులకెదురైనవి నాల్గు.

బ్రహ్మచారిలా వున్న భాస్కర్‌గాడు ఇంతా వాడెలా అయ్యాడు? అయ్యను కో....

ఇంతకాలం సీక్రెట్‌గా ప్రేమాయణం ఎలా నడిపాడు? నడిపెను కో...

ఈ ముందు (హాలోస్మి. అదే! ముగ్ధ బొటపి మూర్తి) ఆ క్రొత్త వయాపైసాను ఏల వరింపాలి) వరించెను కో...

పక్షులూ మర్యాదలేకుండా మమ్మల్ని ఏల బహిరంగావమానము గావించవలె?

"ఆ...మూనమాడ - మా శరీరములు దహించుచున్నవి."

అన్నారు రమణారెడ్డి దుర్యోధనుడి పాత్ర వేసిన మోదల్లో.

అంతేవీర కంకణంలాంటి నూలుదారాలను చేతు

---

భార్యా, భర్తలిద్దరూ తమకు తెలిసిన యిద్దరు యువకుల్ని గురించి వాదించుకుంటున్నారు. తెలివిగలవాడు గొప్పవాడంటోంది భార్య. "కష్టపడి పనిచేసేవాడే గొప్ప. నీ తెలివితేటలు గలవాడు అలాగే దేవుళ్ళాడుతున్నాడు. కాని వీడు కష్టపడి పనిచేసి సంపాదించాడు. చనిపోయేనాటికి ఓ యిల్లు, పెళ్ళానికి తిండికి యిబ్బందిలేనంత ఆస్తి సంపాదించి పోయాడు" అన్నాడు భర్త.

"ఔను. ఆవిడనే యీ ఉదయం తెలివిగలవాడు పెళ్ళిచేసుకున్నాడు ..." అన్నది భార్య.

---

లకు గట్టారు. కత్తిలాంటి కాగితాలను తీసుకున్నారు "బావిగాడు (కొ. న. పై ముఖము) వసంతతో పార్వ్ జరిపెను" అన్నివాని కాంటీన్‌లో స్టాఫ్‌రూమ్‌లో రోడ్డుమీద. గ్యాలరీమెట్ల దగ్గర తదితర లవర్స్ కార్నర్స్‌లో కాపీలు అంటించారు.

అంతే. ఆ సాయంత్రం! అర్జునుడి చేతిలో అక్షౌహిణుల కౌరవసేన అరగంటలో ఓడిపోయినట్లు ఈవినింగ్ ఆరుగంటలవేళ పక్షులంతా మూకుమ్మడిగా ఓడిపోయి తలనీలాలు కోయించుకున్నారు!!

ఉత్తర గోగ్రహణంకన్నా మిన్న అయిన శరిత్రకొంతమైన ఘట్టంబరిగింది.

అది ఏమన...?

భాస్కరం - వసంతా బీచ్‌లో రాసుకు పూసుకు నడుస్తున్నారు. అయ్యో! హతవిధీ!! పక్షులకు రావణుడు తెలికినట్లుంది.

భాస్కరం'గాడు' ఇదే అదననుకుని వసంత భుజంచుట్టూ చెయ్యివేశాడు.

పక్షుల గుండెల్లో గుండులు దూసుకుపోయాయి. కనుక గుండెలాగిపోయాయి. కనుక చచ్చిపోయాయి.

• • •

ఈ మధ్యలో పరీక్షలై పోయాయి. భాస్కరం ఓ సుప్రభాతవేళ 'షాంపూ'తో తలంటి, కొత్త టెర్రికాట్ సూట్‌వేసి వసంతను వెంటబెట్టుకుని వచ్చి రూమ్ రూమ్ తిరిగి వెడ్డింగ్ కార్డ్స్ ఇచ్చి ఆ సాయంత్రం హౌరాలో వెళ్ళిపోతున్నామని చెప్పి వెళ్ళిపోయాడు.

సగం తెల్లముఖంవేసి వెడ్డింగ్‌కార్డ్సు చూశారు. ఏముంది!!!

రాత్రి తొమ్మిది గంటలయింది. హౌరా ఫస్ట్ క్లాస్‌లో భాస్కరం, వసంతా ఎక్కారు. ప్లాట్‌ఫారమ్ మీద పంపించటానికొచ్చిన పక్షులు గుంపుగూడి ఏదో విషయాన్ని వేగంగా తీవ్రంగా చర్చిస్తున్నారు. గార్డ్ విజిలిచ్చాడు. వాళ్ళలో ఏదో తీర్మానించుకుని ఒకడు ముందుకొచ్చాడు. వెనక అంతా నడిచి వచ్చారు. ఫస్ట్‌క్లాస్ కిటికీలోంచి భాస్కరం-వసంత బయటకు చూశారు.

"సారీరా భాస్కరం. మీ కథేమ్ అనుకోలేదు. ఇంతలాంటి మూసు కూతుర్ని పెట్టుకుని చెప్పకపోవటం నీ తప్పే గదరా. మమ్మల్ని క్షమించు."

"ఏంలేదులేరా. నెవర్ మైండ్" అన్నాడు భాస్కరం.

"వసంతా. మీరుకూడా" అన్నారు.
"అలాగే" అంది నవ్వుతూ.
"హిజ్ డియర్ వన్" అన్నాడు వెనకనుంచో పక్షి. అంతా నవ్వారు. అంతా కలిసి.
త్రీ చీర్స్ టూ" భాస్కర్-వసంతా"
హిపిప్ - హిపిప్ - హుర్రేయ్"
బండి కదిలిపోతుంది. బండిలోంచి నాల్గు చేతులు పండుగా బయటకు కన్పిస్తున్నాయి.

★